క్లుప్తంగా

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



ఆర్మూర్‌టౌన్: మహిళలు వ్యాపారాల్లో అభివృద్ధి చెంది ఆర్థికంగా ఎదగాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సోమవారం జర్నలిస్టు కాలనీ సమాఖ్య, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా లావణ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ఆర్మూర్‌లో ఈ క్యాంటిన్ ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే ఇతర ప్రభుత్వ కార్యాలయల్లో ఇటువంటి క్యాంటీన్‌లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. కౌన్సిలర్లు ఆకుల రాజు, జీవీ నర్సింహారెడ్డి, ఫయాజ్, శాలప్రసాద్, సానిటరి ఎస్సై గజనాంద్, శేఖర్, ఉదయ్‌శ్రీ, రాజలింగం పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల నిరసన



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని డివిజన్ విద్యుత్ కార్యాలయంలో సోమవారం ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగులు భోజన సమయంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మెరిట్ కం రోస్టర్ రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా రాష్ట్ర విద్యుత్ సంస్థలు ఏకపక్షంగా ఉత్తర్వులు ఇవ్వడం సరికాదన్నారు. ఏకపక్షంగా ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేసి ఇటీవల కల్పించిన అడ్‌హక్ ప్రమోషన్లను రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.

కరపత్రాల ఆవిష్కరణ



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో సోమవారం 'బుద్ధం శరణం గచ్ఛామి' అనే భవ్య నాటిక అహ్వాన పత్రాలను ధర్మ సమాజ్ పార్టీ ప్రతినిధులు ఆవిష్కరించారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ఈనెల 21న బాల్కొండలో నిర్వహించనున్న 'బుద్ధం శరణం గచ్ఛామి' అనే భవ్య నాటికను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు గడ్డం హరీశ్‌గౌడ్, అంగుళి, మమత, శివశక్తి, ఉమేష్, భోజన్న, బాలరాజు, గోవర్ధన్ పాల్గొన్నారు.

ముప్కాల్‌లో ఈజీఎస్ ప్రజావేదిక



బాల్కొండ: ముప్కాల్‌లో సోమవారం మూడవ విడత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈసందర్భంగా 2023–24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనుల వివరాలను అధికారులు చదివి వినిపించారు. విధుల్లో ఫీల్డ్ అసిస్టెంట్ల నిర్లక్ష్యాన్ని తప్పుబట్టారు. డీఆర్‌డీఏ సాయన్న మాట్లాడుతూ.. భవిష్యత్‌లో ఇలాంటి తప్పులు పునరావృత్తం కాకుండ చూడాలన్నారు. ప్రజలు లేకుండానే ప్రజావేదికను నిర్వహించి అధికారులు చేతులు దులుపుకున్నారని పలువురు ఆరోపించారు. జిల్లా విజిలెన్స్ అధికారి నారాయణ, ఎంపీడీవో ముజాఫీర్, ఏపీవోలు శకుంతల, ఇందిరా, సుశీల తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనం శాంతియుతంగా నిర్వహించాలి



బాల్కొండ: గణేష్ నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించాలని బాల్కొండ ఎస్సై నరేశ్ అన్నారు. బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఆయన శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. గణేష్ శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలన్నారు. పోలీసుల నుంచి కావల్సినంత సహకారం లభిస్తుందన్నారు. చెరువు వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శాంతి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




రుద్రూర్‌లోని గణేశ్ మండపం వద్ద ఏర్పాటు చేసిన దీపారాధన



తిమ్మాపూర్‌లో పూజలు నిర్వహిస్తున్న యువకులు





ఆర్మూర్‌లో 108 రకాల నైవేద్యాలు సమర్పించిన భక్తులు.. వన్నెల్ కె గ్రామంలో..



ఆర్మూర్ పట్టణంలో యజ్ఞం

గంగమ్మ ఒడికి గణనాథుడు



డొంకేశ్వర్‌లో సత్యగణపతి శోభాయాత్ర కోసం తయారు చేసిన నూతన రథం



లక్కోర గ్రామంలో..



రుద్రూర్‌లో వినాయకుడి శోభాయాత్ర నిర్వహిస్తున్న యువకులు



డొంకేశ్వర్‌లో..



వెల్మల్ గ్రామంలో..

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో సోమవారం వినాయక విగ్రహాల నిమజ్జనం వైభవంగా కొనసాగుతోంది. ఆయా నియోజకవర్గాల్లోని పలు మండలాలు, గ్రామాల్లో ఆదివారం ప్రారంభమైన గణేశుల నిమజ్జన శోభాయాత్ర సోమవారం రాత్రి వరకు కొనసాగింది. ఈసందర్భంగా శోభాయాత్రలో భక్తుల నృత్యాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్‌లో గురడికాపు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుని లడ్డుకు వేలంపాట నిర్వహించగా రూ.32,525 ధర పలికింది. ఆన్‌లైన్ టెండర్‌లో పాల్గొన్న ప్రవాస భారతీయుడు కుంట శివారెడ్డి లడ్డును దక్కించుకున్నాడు. ఆర్మూర్‌లోని కాశీహనుమాన్ మున్నూరుకాపు సంఘంలో వినాయకుడికి 108 రకాల నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డొంకేశ్వర్‌లో కొలువుదీరిన సత్య (కఱ్ఱ) గణపతి శోభాయాత్ర కోసం నూతన రథం సిద్ధమైంది. శ్రీ సత్య గణపతి సేవా కమిటీ ఆధ్వర్యంలో ఈ రథాన్ని సుమారు రూ.5లక్షల అంచనాతో తయారు చేయించారు. కఱ్ఱ గణపతి శోభాయాత్ర మంగళవారం జరగనుంది. అలాగే పలు గణపతి మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు.



బాల్కొండ చెరువులో నిమజ్జనం చేస్తున్న భక్తులు





చిక్కడపల్లి చెరువులో వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న భక్తులు.. బాల్కొండ మండలంలో..



మాక్లూర్‌లో గణపతి పూజలో పాల్గొన్న ముస్లింలు



నిర్మల్ గ్రామంలో..

ఆర్మూర్‌లో నిమజ్జన ఏర్పాట్లు పూర్తి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య, అధికారులు



ఆర్మూర్‌లో విద్యుత్ ఉద్యోగుల టీషర్టులను ఆవిష్కరిస్తున్న ఏడీఈ శ్రీధర్, సిబ్బంది

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో మంగళవారం వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా శోభాయాత్ర, నిమజ్జనం నిర్వహించనున్నారు. ఈమేరకు ఆర్మూర్ మున్సిపల్ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. నాలుగుచోట్ల నిమజ్జన ప్రదేశాలను గుర్తించగా.. సుమారు 400కు పైగా వినాయక విగ్రహాలు నిమజ్జనానికి రానున్నాయి. నిమజ్జనంలో ఎటువంటి అవంతరాలు లేకుండా ప్రశాంతంగా జరిగే విధంగా మున్సిపల్ పాలకవర్గం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. నిరంతరం పోలీసుల పర్యవేక్షణలో వినాయక శోభాయాత్ర సాగనుంది. చెరువుల వద్ద భారీ విగ్రహాలను వాహనాల పైనుంచి నిమజ్జనం చేసేందుకు అవసరమైన భారీ క్రేనును ఏర్పాటు చేశారు. రెవెన్యూ, పోలీస్, విద్యుత్, మత్స్యశాఖ, మున్సిపల్‌శాఖ అధికారులు సమన్వయంతో నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య, మున్సిపల్ కమిషనర్ రాజు సూచించారు.

విద్యుత్ సమస్యలు ఉంటే తెలపాలి..

వినాయక నిమజ్జనం రోజున ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్న విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ఏడీఈ శ్రీధర్ అన్నారు. పట్టణంలోని జంబిహనుమాన్ ఆలయంలో గల విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ ఉద్యోగులకు టీజీఎన్‌పీడీసీఎల్ చిహ్నం కల్గిన వైట్ కలర్ టీషర్ట్‌లను ఆయన ఆవిష్కరించారు. నిమజ్జనం రోజు విద్యుత్ ఉద్యోగులను గుర్తుపట్టే విధంగా ఉండేందుకు ఈ టీషర్ట్స్ వేసుకొని విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఏమైన సమస్యలు ఉంటే ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు. ఆశ్రితరెడ్డి ఏఈఈ ఆర్మూర్ 9440811629, రవీందర్ లైన్ ఇన్‌స్పెక్టర్, ఓల్డ్ ఆర్మూర్ 9493546612, సీతారాములు లైన్‌ఇన్‌స్పెక్టర్ న్యూ ఆర్మూర్ 9848327500, ఎల్లయ్య లైన్‌మాన్(గోల్‌బంగ్లా నుంచి కాశి హనుమాన్ వరకు) 9550059915, అజర్ లైన్‌మాన్(హుస్నాబాద్, చిన్న బజార్, గుమ్మిలవాడ, అరుంధతి నగర్) 8333994759, ప్రభాకర్, లైన్‌మెన్(రాంనగర్, జిరాయత్ నగర్, శాస్త్రి నగర్) 9010931869, సంతోష్ లైన్‌మెన్ (గాంధీ రోడ్, న్యూ బస్టాండ్ ఏరియా, మహాలక్ష్మి కాలనీ) 8886003779, రమేష్ లైన్‌మెన్(రాజారాంనగర్, యోగేశ్వరకాలనీ, సైదాబాద్, టీచర్స్ కాలనీ) 8074415490, రాంచందర్ లైన్‌మెన్(హౌసింగ్ బోర్డ్ కాలనీ సంతోష్ నగర్ వడ్డెర కాలనీ, రంగాచారి నగర్) 8333994758, బాపూరావు (గూండ్ల చెరువు) లైన్ ఇన్‌స్పెక్టర్ 9493546615ను సంప్రదించాలి.



ఆర్మూర్‌లోని గూండ్ల చెరువు వద్ద ఏర్పాటుచేసిన లైటింగ్, బారికేడ్లు

బోధన్ పట్టణంలో..

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ పట్టణంలో మంగళవారం జరుగనున్న నిమజ్జనానికి సర్వం సిద్ధం చేశామని కౌన్సిలర్ శరత్‌రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణ శివారులోగల నిమజ్జన ప్రాంతం పసుపు వాగును బల్దియా అధికారులతో కలిసి పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని వారు తెలిపారు. నిమజ్జన ప్రాంతాలైన ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గల నిమజ్జన బావి, పట్టణ శివారులోని పసుపు వాగు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశామని, పెద్ద వినాయకులను పసుపు వాగు వద్ద, చిన్న వినాయకులను జూనియర్ కళాశాల ఆవరణలోని బావిలో నిమజ్జనం చేయాలన్నారు.



బోధన్‌లోని పసుపు వాగు వద్ద..

ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



రుద్రూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు



జానకంపేటలో..

రుద్రూర్/బోధన్/ఎడపల్లి(బోధన్): బోధన్, కోటగిరి, పోతంగల్, రుద్రూర్, ఎడపల్లి మండలాల్లో సోమవారం మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించారు. మత పెద్దలు మహ్మద్ ప్రవక్త గురించి ప్రవచనాలు చేశారు. ప్రజలకు పండ్లు, స్వీట్లు, అన్నదానం చేశారు.



బోధన్ పట్టణంలో..



పోతంగల్ మండల కేంద్రంలో..

శివాలయంలో ప్రత్యేక పూజలు



పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధులగుట్టపై గల శివాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందీశ్వర మహారాజ్ ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన ప్రసాదం స్వీకరించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గల నాగేలింగేశ్వర శివాలయంలో ఆర్మూర్ అడిషనల్ డీసీపీ బస్వారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.



పూజలు నిర్వహిస్తున్న అడిషనల్ డీసీపీ బస్వారెడ్డి

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	ఉత్సవం (తెలుగు) - 12.30, 6.30, భలే ఉన్నాడే (తెలుగు) - 3.30, 9.30
స్కీన్-2 –	ఎఆర్‌ఎం (3డీ తెలుగు)-12.50 7.05, 35 : చిన్నకథ కాదు (తెలుగు) - 4.00 10.15
స్కీన్-3 –	మత్తు వదలరా-2(తెలుగు)-12.15 3.15 6.15 9.15
స్కీన్-4 –	సరిపోదా శనివారం- 12.30, 6.40, 10.15, కళింగ(తెలుగు)-4.05

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతాపషియన్) నిజామాబాద్

స్క్రీన్-1	35 చిన్నకథ(తెలుగు)-10.10 సరిపోదా శనివారం(తెలుగు)- 12.55, 7.15,10.25
స్క్రీన్-2	గ్రేటెస్ట్(తెలుగు)-10.00,7.10,10.35 35: చిన్నకథ(తెలుగు)-1.30,4.20
స్క్రీన్-3	గ్రేటెస్ట్(తెలుగు)-12.40 4.10 35 చిన్నకథ(తెలుగు)- 7.40 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	35-చిన్నకథ(తెలుగు)-12.30 సరిపోతు శనివారం -3.35,10.30 స్త్రీ-2(హిందీ)-7.10
స్క్రీన్-2	ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)- 10.30,2.15,6.00,9.45
స్క్రీన్-3	ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)-12.15 35-చిన్నకథ -4.00,7.05,10.10
స్క్రీన్-4	స్త్రీ-2(హిందీ)-1.10 ,4.25,10.15 స్పీడ్-220(తెలుగు)-7.40
లలితామహాల్	సరిపోదా శనివారం(తెలుగు)
దేవి	ది గోట్(తెలుగు)
నటరాజ్	గబ్బర్‌సింగ్(తెలుగు)
విజయ్	చిన్నకథ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,400	వెండి (కిలో)	88,000
22 క్యారెట్స్	68,635		

– నిజామాబాద్ బిజినెస్

సంక్షిప్తం

పిచ్చి కుక్కల స్వైర విహారం

బాల్కొండ: వన్నెల్(బి)లో సోమవారం రాత్రి మూడు పిచ్చి కుక్కలు స్వైర విహారం చేశాయి. రోడ్డుపై వెళ్తున్న ఆరుగురిని కరిచి గాయపరిచాయి. దీంతో వెంటనే కుక్క కాటుకు గురైన వారిని బాల్కొండ ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందించారు. పిచ్చి కుక్కలు తిరుగుతున్నాయంటూ గ్రామంలో చాటింపు వేయించారు. గ్రామంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

ఆర్థికసాయం అందజేత

బాల్కొండ: బాల్కొండకు చెందిన జంగడి దీక్షిత అనే చిన్నారికి వైద్య చికిత్స కోసం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి రూ.5వేల ఆర్థికసాయం ప్రకటించారు. పార్టీ కార్యకర్తలు సోమవారం బాధిత కుటుంబానికి నగదును అందజేశారు. నాయకులు కుందారపు శ్రీనివాస్, గంగాధర్, యూనిస్, అన్వర్, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బాల్కొండ: ముప్కాల్ మండలం కొత్తపల్లికి చెందిన బద్దం గణపతిరెడ్డి కుమారుడు వినోద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని సోమవారం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి పరామర్శించారు. నాయకులు జైడి రవి, ముత్యంరెడ్డి, బద్దం సాగర్‌రెడ్డి, చిన్నారెడ్డి, రాజుకుమార్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పెర్కిట్‌లో..

పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్‌కు చెందిన చార్టెడ్ అకౌంటెంట్ రాజశేఖర్ తండ్రి, విశ్రాంత హెచ్‌ఎం ఈరవత్రి రాందాస్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో బాధిత కుటుంబాన్ని ఏపీ అడిషనల్ డీజీపీ ఎన్ సంజయ్ పరామర్శించి, సానుభూతి వ్యక్తం చేశారు. ఇమాన్యుయెల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మెండోరాలో..

బాల్కొండ: మెండోరాలోని కాంగ్రెస్ కార్యకర్త గాండ్ల అశోక్ ఇటీవల ప్రమాదవశాత్తు కాకతీయ కాలువలో పడి మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని సోమవారం టీఎస్‌ఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్, కోపరేటీవ్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి పరామర్శించారు. నాయకులు కొత్తింటి ముత్యంరెడ్డి, తదితరులు ఉన్నారు.

బోధన్ – అరుణాచలం బస్సు ప్రారంభం



బోధన్‌టౌన్/బోధన్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో సోమవారం భక్తుల సౌకర్యార్థం బోధన్ నుంచి అరుణాచలంకు బస్సు సర్వీసును డిపో మేనేజర్ శ్రీనివాస్ ప్రారంభించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ.. పౌర్ణమి సందర్భంగా అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం బస్సును ఏర్పాటు చేశామన్నారు. ప్రయాణికులు ఈ బస్సును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బస్సు ఈ నెల 19న తిరిగి బోధన్‌కు చేరుకుంటుందని పేర్కొన్నారు.